www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 25 సెప్టెంబర్ 2024

5

వైఎస్ఆర్



వైఎస్ఆర్ ఎఎఫ్ఎయు పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌కు సంబంధించిన మొదటి సెమిస్టర్ నుంచి ఎనిమిదవ సెమిస్టర్ వరకు ఇన్‌స్టెంట్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎన్.రాజేష్ కుమార్ రెడ్డి మంగళవారం విశ్వవిద్యాలయంలో పరీక్ష విభాగంతో కలిసి ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష ఫలితాలను కళాశాల వెబ్ సైట్ లో పొందుపరిచామన్నారు. అతి తక్కువ సమయంలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు కృషి చేసిన ఎన్.రాజేష్ కుమార్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఫణీంద్ర రెడ్డి, ఉదయ ప్రకాష్ రెడ్డి, లక్ష్మీ ప్రవళిక పాల్గొన్నారు.

గాడి తప్పిన పాలన!

ప్రాధాన్య విభాగాలకు ఎఫ్ఎసిలే దిక్కు
ఇరిగేషన్ ఎస్ఇ మొదలు మైనింగ్ డిడి వరకు
అరకొర మానవ వనరులతోనే కలెక్టర్ ఫీట్లు
తిరోగమనంలో జిల్లా సమగ్రాభివృద్ధి



జిల్లాలో పాలన గాడి తప్పింది. కడప కార్పొరేషన్ కమిషనర్, మైనింగ్ఎడి సహా పలు ప్రాధాన్య శాఖలకు ఇన్‌ఛార్జి అధికారులే దిక్కుగా మారారు. ఫలితంగా ఆయా శాఖల వారీ పురోగతి ఆశించిన రీతిలో కనిపించడం లేదు. ప్రభుత్వం ఉన్నతాధికారుల బదిలీలకు తెరలేపింది. ఏ అధికారి ఎక్కడికి బదిలీపై వెళ్లాల్సి వస్తుందోననే ఆందోళన అభివృద్ధిని కుంగదీస్తోంది. ఒక్కో జిల్లా ఉన్నతాధికారి రెండు, మూడు శాఖల బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది. పాలనలో ఎన్డీయే సర్కారు మార్కు కనిపించడం లేదు. అందుబాటులో ఉన్న అరకొర మానవ వనరులతోనే కలెక్టర్ పాలనా రథాన్ని గాడిలో పెట్టేందుకు తనదైన మార్కుతో శ్రద్ధ కనబరుస్తున్న నేపథ్యంలో కథనం...

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ రంగాల పురోగతి మందగించింది. జిల్లా సమగ్రాభివృద్ధి పరుగులో కీలకపాత్ర పోషించే పలు ప్రాధాన్య శాఖలకు సమర్థులైన అధికారుల కొరత పట్టి పీడిస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న బదిలీలపై వెళ్లడం కారణమని తెలుస్తోంది. కార్పొరేషన్ కమిషనర్ మొదలుకుని కడప, బద్వేల్ ఆర్డీఓలు, కడప డిఎస్పీ, మైనింగ్ ఎడి, ఇరిగేషన్ ఎస్ఇ, ఇరిగేషన్ నాణ్యత తనిఖీ విభాగం సిఇ, డ్వామా పీడీ, ఎస్‌సి కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్, ఎస్ఎస్ఎ పిఒ వంటి ఉన్నతాధికారులు ఒకటి నుంచి రెండు శాఖల బాధ్యతలు నిర్వహించాల్సి రావడంతో పురోగతి మందగి స్తోంది. ప్రభుత్వం జిల్లా అధికారుల బదిలీలకు తెరలేపిన నేపథ్యంలో ఎవరు ఏ జిల్లాకు బదిలీపై వెళ్లాల్సి వస్తుందనే ఉద్దేశంతో ప్రజాప్రతినిధుల చుట్టూ లెటర్ల కోసం ప్రదక్షిణలు చేయాల్సి దుస్థితి నెలకొంది. ఫలితంగా జిల్లా సమగ్రాభివృద్ధి కాదు కదా అరకొర అభివృద్ధి సైతం వంద రోజుల పాలనలో ప్రశ్నార్థకంగా మారింది.

ఇన్‌ఛార్జిలే దిక్కాయెనే!

జిల్లా సమగ్రాభివృద్ధికి చోదక రంగాల్లో ఒకటి మైనింగ్ డిపార్టుమెంట్. ఇసుక కొరత, ఇరిగేషన్‌లో ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనల వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇసుక కొరత సంగతి ఎలా ఉన్నప్పటికీ యథేచ్ఛగా అక్రమ రవాణా సాగుతున్నప్పటికీ ఆడుకునే అధికారే కరువు కావడం గమనార్హం. ఫలితంగా జిల్లా వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు ఇసుక కొరత కారణంగా ఆగిపోతున్న పరిస్థితి కనిపి స్తోంది.



ఇరిగేషన్ బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలు సంగతి అలా ఉంచితే, ఇంజినీర్లలో బదిలీల వ్యవహారంలో బిజీబిజీగా ఉండడం గమనార్హం. జిల్లా ఇంజినీరింగ్ అధికారుల్లో ఒకరు ఇతర జిల్లాలో ఇఇగా విధులు నిర్వహిస్తూ ఇక్కడ ఎస్ఇగా విధులు నిర్వహించడానికి నానా తంటాలు పడుతున్న సంగతి తెలిసిందే. ఇరిగేషన్ తనిఖీ విభాగం చీఫ్ ఇంజినీర్ శ్రీశైలం ఎస్ఇగా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి వారానికి ఒకసారి కూడా రాలేని పరిస్థితి కొనసాగుతోంది. అన్నమయ్య జిల్లాకు చెందిన ఓ సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన మరొక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బిజీగా ఉన్నారనే ఆరోపణలు ఉండడం గమనార్హం. ఆయన సహజంగా విధులకు సక్రమంగా రావడం లేదనే వాదన వినిపిస్తోంది.

భూ సమస్యలు తీరేదెలా!

జిల్లాలో భూసమస్యలు అత్యధికం. ఇటువంటి సమస్యల పరిష్కారానికి సమర్థులైన రెవెన్యూ అధికారులు అవసరం. ఇటువంటి పరిస్థితుల్లో కడప, బద్వేల్ ప్రాంతాల్లో ఆర్డీఓ స్థాయి అధికారుల కొరవడడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో కార్పొరేషన్ కమిషనర్, కడప, బద్వేలు ఆర్డీఓలుగా ఇన్‌ఛార్జి అధికారులే బాధ్యతలు నిర్వహించాల్సి రావడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా ఉద్యాన పంటలకు నెలవు. ఇటువంటి జిల్లాలో హార్టీకల్చర్ డిప్యూటీ డైరెక్టర్, ఎపిఎ ఐపిప్రాజెక్టు డైరెక్టర్ వంటి ఉన్నతాధికారులు సైతం ఇన్‌ఛార్జిలు కావడంతో ఆశించిన పురోగతి కని పించడం లేదు. డ్వామా పీడీ ఇన్‌ఛార్జి అధికారి కావడంతో ఉపాధి హామీ పనులు ఆశించిన రీతిలో ఊపందుకోవడం లేదు.

సంక్షే'మమే'!

బడుగు బలహీన వర్గాల సంక్షేమం ప్రశ్నార్థకంగా మారింది. సామాజిక పింఛన్ మినహాయిస్తే తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, ఫీజు రీయింబర్స్‌మెంట్, మైక్రోఇరిగేషన్ సబ్సిడీ వంటి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఎస్‌సి కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ బాధ్యతలను ముస్లిమ్ మైనార్టీ సంక్షేమశాఖ అధికారే ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తుండడం గమనార్హం. ఎస్ఎస్ఎ విభాగానికి బాధ్యులు కొరవడడంతో డిఇఒ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ జిల్లా సమగ్రాభివృద్ధికి అందుబాటులో ఉన్న మానవ వనరులతోనే తనదైన మార్కును ప్రదర్శించే ప్రయత్నంతో నెట్టు కొస్తుండడం గమనార్హం. రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకుంది. మంచి ప్రభుత్వం మంచి ఫలితాలను రాబట్టుకోవడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

తమ్ముళ్లకు దక్కని చోటు!

తాజా నామినేటెడ్ పదవుల్లో మొండిచేయి
టికెట్లు త్యాగం చేసిన వారికీ తప్పని నిరాశ
ఆందోళనలో టిడిపి కేడర్



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని తెలుగు తమ్ముళ్లకు నిరాశ తప్పలేదు. రాష్ట్రంలో అప్పటి అధికార వైసిపిని ఎదుర్కోవడంలో భాగంగా టిడిపి, జనసేన, బిజెపి సంయుక్తంగా కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. ఎన్‌డిఎ కూటమి ఏర్పాటులో టికెట్లను త్యాగం చేసిన వారికి గుర్తింపు ఉంటుంని ఆశించిన వారికి నిరాశ తప్పలేదు. తాజాగా విడుదల చేసిన 20 నామినేటెడ్ పదవుల్లో ఉమ్మడి జిల్లాకు మొండిచేయి చూపించారు. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అప్పటి ఆర్నెళ్లుగా టిడిపి కార్యకర్తలే టార్గెట్‌గా సాగిన వైసిపి దాడుల్లో వందలాది మంది కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన కార్యకర్తలను ముందుగా ఆదుకోవాల్సిన నాయకత్వం పలుకుబడి కలిగిన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం మింగుడుపడడం లేదు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమిలో ప్రధాన పార్టీయైన టిడిపి కార్యకర్తలు వైసిపి కేడర్ బారిన పడి ప్రాణాలను సైతం లెక్క చేయని సంగతి తెలిసిందే. నామనేటెడ్ పదవుల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన ఏ ఒక్కరికీ చోటు లభించలేదు. ఎన్‌డిఎ కూటమి ఏర్పాటులో భాగంగా టికెట్లను కోల్పోయిన వారిలో ఉమ్మడి జిల్లాలో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాలకు చెందిన నాయకులు ఉన్నారు. జమ్మలమడుగు టికెట్ కోసం చివరి వరకు పోరాడిన భూపేష్‌రెడ్డి, ప్రొద్దుటూరు టికెట్ కోసం హోరా హోరీగా తలపడిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు టికెట్ త్యాగం చేసిన పంతగాని ప్రసాద్, ఓ మహిళా నాయకురాలు, రాజంపేట టికెట్ వదులుకున్న బత్యాల, కడప మైనార్టీ టికెట్‌ను సైతం వదలుకున్న సీనియర్ నాయకులు అమీర్‌బాబు వంటి పార్టీ కోసం పూర్తి సమయాన్ని కేటాయించిన, అరవహారం కృషి చేసిన సీనియర్ కార్యకర్తలు, నాయకులకు నిరాశ కలిగించింది. టికెట్ల ఆశించిన స్థాయిన కలిగిన పలువురు సీనియర్ నాయకులు సైతం ఉన్నారు. ఇటువంటి వారిలో ఏ ఒక్కరికీ నామినేటెడ్ పోస్టుల్లో చోటు లభించలేదు.

మాతా, శిశు మరణాలు అరికట్టాలి : కలెక్టర్



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో మాతా, శిశు మరణాలు అరికట్టాలని కలెక్టర్ శివశంకర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్యాలయం స్పందన హాల్‌లో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కాజీపేట, దువ్వూరు, టేకురుపేట, బిధనంచేర్ల, నాగలకట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. మరణాలకు గల కారణాలను సంబంధిత పిహెచ్‌సి వైద్యులు, ఉన్నత ఆసుపత్రుల స్పెషలిస్ట్ వైద్యులు, ప్రయివేట్ నర్సింగ్ హోమ్ వైద్యులతో చర్చించారు. ఆయా ఆసుపత్రులు అందించిన సేవలు గురించి అడిగారు. డిసిహెచ్ఎస్ సామాజిక ఆరోగ్య కేంద్రాల నుంచి జరుగుతున్న రెఫరల్స్ గురించి విచారణ చేయాలని తెలిపారు. మాతృ మరణాలు చోటు చేసుకోకుండా అన్ని స్థాయిలలో సరైన సేవలు అందించాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు, డిఐఒ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, స్త్రీల వ్యాధి నిపుణుల విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ సుశీల, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఐసిడిఎస్ పీడీ శ్రీలక్ష్మి, డాక్టర్ యాదవేంద్రారెడ్డి, డాక్టర్ సునీల్, డాక్టర్ శ్రీవాణి, 108 సురేంద్ర కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ప్రయివేట్ నర్సింగ్ హోమ్ చికిత్స చేసిన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, చనిపోయిన వారి బంధువులు హాజరయ్యారు.

'పరీక్షలు చేయించుకుందాం.. కేన్సర్‌ను జయిద్దాం'

ప్రజాశక్తి- కడప అర్బన్

పోలీస్ శాఖలోని మహిళా సిబ్బంది, వారి కుటుంబాల్లోని మహిళలు సకాలంలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు సూచించారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు ప్రత్యేక చొరవతో విజయవాడ మణిపాల్ ఆస్పత్రి సహకారంతో మంగళవారం ఉచితంగా నిర్వహించే బ్రెస్ట్, గర్భాశయ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను(పాప్ స్మియర్, మామోగ్రాం) అదనపు ఎస్‌పి కె.ప్రకాష్ బాబు, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.వి కృష్ణారావు ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్య లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగిన చికిత్స తీసుకుని వ్యాధిని నయం చేసుకోవచ్చన్నారు. కేన్సర్‌కు సంబంధించి స్క్రీనింగ్ అనేది ఒక ముఖ్యమైన ప్రక్రియ అన్నారు. వ్యాధి లక్షణాలు కనబడకుండానే వ్యాధి మనలో వ్యాపించిందా అనేది ముందుగానే గుర్తించే విధానాన్ని స్క్రీనింగ్ అంటారని తెలిపారు. స్క్రీనింగ్ ద్వారా కేన్సర్‌ను గుర్తించినట్లయితే ప్రాథమిక దశలోనే, అతి తక్కువ ఖర్చుతో పూర్తిగా నయం చేసే అవకాశం ఉంటుందన్నారు. మూడు రోజుల పాటు(24, 25, 26) ఈ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 'బ్లూ బస్' లో ఈ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. మణిపాల్ ఆస్పత్రి రేడియేషనల్ ఆంకాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ శ్రీదివ్య మాట్లాడుతూ కొన్ని కేన్సర్లు వంశపారంపర్యంగా వచ్చే ప్రమాదముందని తెలిపారు. మహిళలు తరచుగా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కడప ఇన్‌ఛార్జి డిఎస్‌పి రమాకాంత్, ఎఆర్‌డిఎస్‌పి మురళీధర్, జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ మేరీ సుజాత, ఆర్ఐలు ఆనంద్, టైటస్, శ్రీశైల రెడ్డి, వీరేష్, మహిళా ఎస్ఐలు పావని, నస్రీన్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, మణిపాల్ ఆస్పత్రి క్యాంప్ కో-ఆర్డినేటర్ ఏ.వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుళ్లు లక్ష్మీదేవి, మాధవీలత, కృష్ణవేణి, మహిళా పోలీస్, హోమ్ గార్డులు, డి.పి.ఓ సిబ్బంది, వారి కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

నగరాన్ని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కడప అర్బన్: నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. నగరంలో అభివృద్ధి, పెండింగ్ పనులపై కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో సమీక్షించామని తెలిపారు. బుగ్గ వంక పనుల పురోగతిపై చర్చించామన్నారు. మంచినీటి సమస్యను తీర్చేందుకు బ్రహ్మ సాగర్ నుంచి కడప నగరానికి నీటిని తీసుకుని వచ్చేందుకు అవసరమైన భూసేకరణ ఇతర పనులపై ఆరా తీసినట్లు పేర్కొన్నారు. నగరంలో విద్యుత్ వైర్లు ఇష్టానుసారంగా ఉన్నాయని, దీనిపై సంబంధితాధికారులతో సమీక్షించి ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను మన ఇల్లు మన గౌరవం పేరుతో ముందుకు వెళ్తామని తెలిపారు. నగరంలో చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయం అవుతున్నాయని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కడపకు పిలిపించి అభివృద్ధికి కావలసిన సహాయం చేయాలని కోరనున్నట్లు తెలిపారు. రెండు నెలలకు ఒకసారి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో కమిషనర్ వై. ఓ. నందన్ పాల్గొన్నారు.

ఊటుకూరు చెరువు ఆక్రమణలను ఆపండి

ప్రజాశక్తి - కడప : ఊటుకూరు చెరువు ఆక్రమణలను ఆపాలని ఎపిసిసి కో-ఆర్డినేటర్ ఎస్ ఏ సత్తార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం మంగళవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవకోటి మనుగడకు 'జలం జీవనాధారం' అని కడప నగరంలో రామరాజు పల్లె చెరువు, ఫకీరు పల్లె చెరువు , గురివిరెడ్డి కుంట ,బుడ్డాయి పల్లె చెరువు ,దొంగల చెరువు ,మృత్యుంజయ కుంట ,కుమ్మరి కుంట ,ఇలా చెరువులు వాగులు, వంకలు, ఆక్రమణలకు గురయ్యాయని పేర్కొన్నారు. కడప నగరంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. ఈ ఆక్రమణలు మొదట పేదల రూపంలో ప్రారంభించి తర్వాత రియల్ ఎస్టేట్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి అని తెలిపారు. ప్రస్తుతం ఊటుకూరు చెరువు, పాత కడప చెరువులు మాత్రమే కడప నగరంలో మిగిలాయయని, వాటిని ఆక్రమించేందుకు కబ్జాదారులు కన్నేశారని చెప్పారు. వెంటనే ఊటుకూరు చెరువు పోరంబోకు సర్వే చేయించి ఆక్రమణలు తొలగించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంఆర్‌ఎఫ్ నాయకులు దస్తగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ్,హమీద్ ,రఫీ పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరానికి చెందిన నాగార్జున మోడల్ స్కూల్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. మంగళవారం సేకరించిన విరాళం మొత్తాన్ని రూ.1.20 లక్షలను విద్యా సంస్థల అధినేత ఎం.శివశంకర్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు కలిసి కలెక్టర్ శివ శంకర్‌కు అందజేశారు.



కలెక్టర్‌కు మెగా చెక్కును అందిస్తున్న విద్యా సంస్థల యాజమాన్యం, విద్యార్థులు

'కెఎస్ఆర్ఎం'లో రక్త నమూనా పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్



రక్తనమూనాను సేకరిస్తున్న వైద్య సిబ్బంది

ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డే సందర్భంగా కెఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బోగా పార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ వారి సంయుక్త అధ్వర్యంలో రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మంగళవారం ప్రిన్సిపల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తితో పాటు విద్యార్థులు తమ రక్త నమూనాలను అందించారు. రక్త మార్పిడి ప్రాణాలను కాపాడుతుందని, అత్యవసర పరిస్థితులలో సురక్షితమైన రక్తం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు, స్థానిక ప్రజలలో అవగాహన కల్పించామని చెప్పారు. రక్త పరీక్ష, ప్రాసెసింగ్, నిల్వ పంపిణీకి సంబంధించి అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ రక్తం, రక్త ఉత్పత్తుల నాణ్యత, భద్రతలో ప్రమాణాలు, స్థిరత్వం, ఏకరీతి అమలును ప్రోత్సహించడానికి జాతీయ రక్త వ్యవస్థ జాతీయ రక్త విధానం అమల్లోకి రావాలని కోరారు. కళాశాల ఎమ్‌డి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అందరినీ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీ.ఎన్.ప్రసాద్, అడ్మనిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగాధిపతి సురేష్ బాబు, హెచ్ స్ విభాగాధిపతి డాక్టర్ పి. నరేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ వి. రామ చంద్రా రెడ్డి పాల్గొన్నారు.

వైవీయూ ప్రొఫెసర్‌కు పురస్కారం

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న ప్రొఫెసర్ కె. ఎస్. వి. కృష్ణ రావు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఉత్తమ ఉపాధ్యాయ 'విశిష్ట ప్రతిభా పురస్కారం-2024' అందుకున్నారు. ఈ పురస్కారం ట్రస్ట్ చైర్మన్ విశ్రాంతి డిజిపిడాక్టర్ పూర్ణచంద్రరావు, ఇటిక్యాల వీరయ్య ప్రదానం చేశారు. పురస్కార గ్రహీతను విసి ప్రొ. కె. కృష్ణా రెడ్డి, రిజిస్ట్రార్ (ఐ/సి), ప్రిన్సిపల్ ప్రొఫెసర్. ఎస్. రఘునాథ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పుట్ట పద్మ, రసాయనశాస్త్ర విభాగం అధ్యాపకులు అభినందనలు తెలిపారు. విద్యా, పరిశోధనా రంగాలలో కృష్ణరావు సేవలు, కృషి పరిగణనలోనికి తీసుకుని ఈపు రస్కారం ప్రదానం చేశారు. ఆచార్య కృష్ణరావు విశ్వవిద్యాలయంలో 'పాలి మర్ బయోమెటీ డిజైన్ అండ్ సింథసిస్' పరిశోధన బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో కూడా ప్రదర్శన ఇచ్చారు.

ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం : జడ్జి

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

ర్యాగింగ్ చేయడం చట్ట రీత్యా నేరమని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నా రు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వైవీయూలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నల్సా (మాదకద్రవ్యాల దుర్వినియోగం, డ్రగ్ మెనాస్ నిర్మూలన బాధితులకు న్యాయ సేవలు) పథకం, 2015 గురించి వివరించారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు రిజిస్టర్ మెడికల్ వైద్యాధికారిని సంప్రదించి ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందులు వాడాలని సూచించారు. డ్రగ్స్ మోతాదుకు మించి వాడడం హానికరమని చెప్పారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, ఏదైనా విద్యా సంస్థలో లేదా వెలుపల ర్యాగింగ్‌కు పాల్పడినా, ప్రోత్సహించినా, ప్రచారం చేసినా, నేరారోపణపై రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చును అన్నారు. కార్యక్రమంలో రిస్ట్రార్ ప్రిన్సిపల్ , యూత్ డిస్టిక్ ఆఫీసర్, సైకియాట్రిక్ డాక్టర్ , ప్రొఫెసర్, ఎన్‌జిఒలు, పారా లీగల్ వాలంటరీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవం

ప్రజాశక్తి-కడప అర్బన్



యావజ్జీవం పడిన ముద్దాయిలు

ఆస్తి కోసం, వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్న తండ్రి, కడప లక్ష్మి భవన్ హోటల్ యజమానిని హత్య చేసిన కొడుకు, కోడలు, మరొకరికి యావజ్జీవ కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.4 లక్షల జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సెకండ్ ఎడిజె కోర్టు జడ్జి జి.ఎస్.రమేష్ కుమార్ మంగళవారం తీర్పు ఇచ్చారు. తొమ్మిదేళ్ల కిందట మైదుకూరు పరిధిలో దారుణ హత్య కేసులో ముద్దాయిలైన హతుడు ముద్దంశెట్టి వెంకటసుబ్బయ్య కుమారుడు ముద్దంశెట్టి శివప్రసాద్, కోడలు ముద్దంశెట్టి సుప్రజ, ఆమె తమ్ముడు మైలారం జగన్నాథ్‌లకు కోర్టు కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించి శిక్ష విధించింది. కేసు వివరాలు.. హతుడు ముద్దంశెట్టి వెంకట సుబ్బయ్య (63) కడప నగరంలోని లక్ష్మి భవన్ హోటల్‌ను నిర్వహించేవాడు. హతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. పెద్ద కుమారుడు నాగరాజుకు సుప్రజతో వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. కొద్ది కాలం తర్వాత నాగరాజు ఇంటి సమస్యలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో నాగరాజు తండ్రి, హతుడు అయిన వెంకటసుబ్బయ్య తన కోడలు సుప్రజకు హోటల్ నిర్వహణ బాధ్యతలు అప్పగించాడు. సుప్రజ హోటల్‌లో పనిచేసే ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పరుచుకుంది. సుప్రజను మామ వెంకటసుబ్బయ్య మందలించి హైదరాబాద్ నగరంలోని చిన్నకొడుకు శివప్రసాద్ వద్దకు పంపాడు. సుప్రజ మరిది శివప్రసాద్‌తోనూ వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు తెలిసి హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకుంటున్న హతుడి కుమార్తె రాజేశ్వరి తన అన్న శివప్రసాద్‌ను, సుప్రజను మందలించింది. అనంతరం సుప్రజ తన వాటా ఆస్తి తనకు పంచి ఇవ్వాలని మామను కోరగా ఇవ్వనని నిరాకరించాడు. ఆరు ఎకరాల పొలాన్ని సుప్రజ ఇద్దరు ఆడపిల్లలకు పంచుతానని చెప్పాడు. ముద్దాయిలు శివప్రసాద్, జగన్నాథ్, సుప్రజ వెంకట సుబ్బయ్యను చంపాలని నిర్ణయించుకుని 2014 డిసెంబర్ 30న మైదుకూరు సమీపంలోని ముదిరెడ్డిపల్లి పొలాల్లోని హతుడి గెస్ట్‌హౌస్‌కి వచ్చి వేటకొడవళ్లతో దారుణంగా నరికి చంపారు. తోటమాలి జి.మహేష్ ఫిర్యాదు మేరకు మైదుకూరు పిఎస్‌లో అప్పటి మైదుకూరు అర్బన్ సిఐ వై.వెంకటేశ్వర్లు హత్య కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును పర్యవేక్షిస్తూ సరైన సమయంలో సాక్షులను కోర్టు హాజరుపరిచి ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత మైదుకూరు అర్బన్ సిఐ సయ్యద్ హషం, ప్రొద్దుటూరు రూరల్ పిఎస్ కోర్టు మానిటరింగ్ సెల్ హెడ్ కానిస్టేబుల్ ఎ.నాగరాజు, మైదుకూరు ప్రాసెస్ కానిస్టేబుల్ బి.రాజశేఖర్ కృషి చేశారు. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పిపి బి.రాంప్రసాద్‌రెడ్డి బలమైన వాదనలతో నిందితులకు శిక్ష పడేలా కృషి చేశారు. సాక్ష్యాధారాలతో నేరం రుజువు చేసి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు అభినందించారు.

పైడిపాలెం రిజర్వాయర్‌కు లీకేజీలు

- వృథాగా పోతున్న కృష్ణా జలాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం



పైడిపాలెం నుంచి వృథాగా పోతున్న కృష్ణా జలాలు

పులివెందుల నియోజవర్గానికి ప్రధాన సాగునీటి వనరైన పైడిపాలెం రిజర్వాయర్‌కు లీకేజీలు ప్రారంభమయ్యాయి. గతంలో రిజర్వాయర్‌లో4.5 టిఎంసిల నీరు నిలువ చేసిన అనంతరం లీకేజీ అయ్యేవి. రిజర్వాయర్ సామర్థ్యం ఆరు టిఎంసిలు కాగా ప్రస్తుతం ఐదు టిఎంసిలు నీరు చేరాయి. ఈ నేపథ్యంలో కింద భాగాన లీకేజీలు ప్రారంభం కావ డంతో కృష్ణా జలాలు వృథాగా పోతున్నాయి. ఈ నీటిని లావనూరు కెనాల్ ద్వారా తిరిగి గండికోట ప్రాజెక్టు చేరనున్నాయి. పూర్తిస్థాయి సామర్థ్యంలో నీరు నిలువ చేసినట్లయితే మరింత లీకేజీలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. దీనిపై గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ డిఇ శ్రీనివాసులు మాట్లాడుతూ లీకేజీలు వస్తున్న విషయం వాస్తవమే అన్నారు. మరమ్మతులకు టెండర్లు పిలిచామన్నారు. త్వరలోనే యుద్ధ ప్రాతిపదికగా పనులు చేసి లీకేజీని నివారిస్తామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గండి సునీల్‌కుమార్

కడప 'ఉక్కు'ను ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపాలని, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడు దపాలుగా అధికారంలోకి వచ్చినా ఏమీ అమలు చేయలేదని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రజల హక్కు అయినా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చేయకుండా చూస్తామని ప్రజలకు బహిరంగంగా చెప్పే పరిస్థితి కనిపించడం లేదన్నారు. నష్టాలు వస్తున్నాయని సాకుతో విశాఖ ఉక్కుని ప్రయివేటీకరణ చేయాలనే ఆలోచనలు కేంద్రం విరమించుకోవాలన్నారు. రాయలసీమ ప్రజలకు తల మాణిక్యమైన లక్షలాదిమంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే కల్పవృక్షమైన కడప ఉక్కుని ఏర్పాటు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. కడపలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. విభజన హామీలో ప్రధానమైనది కడప ఉక్కు పరిశ్రమ ఉందన్నారు. రాబోవు రోజుల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థులతో విశాఖపట్నం ఆపడం కోసం, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం పోరాటాలకు నాంది పలుకుతుందని అన్నారు. కార్యక్రమంలో హుస్సేన్ మియా, ఇర్షాద్, మహమ్మద్, ఇమామ్ భాష, కౌశిక్ పాల్గొన్నారు.

అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రజాశక్తి - చాపాడు : మండల పరిధిలోని చిన్న వరదాయపల్లి గ్రామంలో దుర్గంధం వెదజల్లుతున్న మురుగునీటిని చూసి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతటి దౌర్భాగ్యంగా రోడ్డుపై నీరు ఉంటే ఏం చేస్తున్నారని, వెంటనే తొలగించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మురుగు నీరు తొలగించేందుకు ఆటంకాలు ఉన్నాయని, కొంత మంది అడ్డు తగులుతున్నారని అధికారులు సూచించడంతో వెంటనే పోలీసుల సహకారంతో డ్రైయినేజీ నీరు తొలగిపోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిమెంట్ రోడ్డుపై ఎన్నో రోజులుగా మరుగుతున్న నీటిని చూసి ఆయన అసహనం వ్యక్తం చేశారు. సిమెంట్ రోడ్డుకి ఇరువైపుల వర్షం నీరు తొలగిపోయేలా డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని పిఆర్ డిఇ మధుకు సూచించారు. స్పందించిన అధికారులు వెంటనే పోలీసుల సమక్షంలో జెసిబి సహాయంతో మురుగునీరు తొలగించే ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ గౌతమి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన శేఖర్ రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు : మనిషి జీవితంలో వృద్ధాప్య దశ అనివార్యమైందని ఇలాంటి దశ పొందిన వారిని ఆదరించాలని సిర్డ్ అధ్యక్షులు సుబ్బారెడ్డి అన్నారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (సిర్డ్) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మదర్‌థెరిసా వృద్ధాశ్రమంలో సుగుమంచిపల్లె వాసులు ఒంటెద్దు రామసుబ్బారెడ్డి 12వ వర్ధంతిని పురస్కరించుకుని అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను చేరదీసి వారి కనీస అవసరాలు తీర్చేందుకు కృషి చేస్తున్న రాజేష్ అభినందనీయులన్నారు. ఇతన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చివర మజిలీలో ఉన్న వృద్ధులు ప్రశాంత జీవనం సాగించాలని కోరారు. కార్యక్రమంలో ఒంటెద్దు సుదర్శన్‌రెడ్డి, స్వప్న, చెన్నమ్మ, రఫీ పాల్గొన్నారు.

వంద రోజుల పాలన.. అంతా హడావుడే

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్‌టిఐ చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య

ప్రజాశక్తి - కడప



కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలనపై ఎక్కడలేని హడావుడి చేస్తున్నారని, ప్రజలకు ఏమీ చేయకపోయినా చేసినట్టు మభ్యపెట్టడం చంద్రబాబుకే చెల్లుతుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్‌టిఐ చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య అన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇలాంటి ప్రచారాలు చేయడానికి చంద్రబాబు నాయుడికు సిగ్గుండాలి అని అన్నారు. ప్రజలు నిలదీసే సమయం వచ్చింది అని, సూపర్ సిక్స్‌లో ఏది నెరవేర్చారో చెప్పాలన్నారు. ఉద్యోగుల జీతాలు, వృద్ధాప్య పింఛన్లు తప్ప ఏమీ చేశారో సమాధానం చెప్పాలి అన్నారు. వందకు మద్యం మాత్రం ఇస్తున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల పెన్షన్లు తీసేశారని వాపోయారు. ఉచిత బస్సు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని, నిరుద్యోగ భృతి ఊసే లేదని పేర్కొన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి వంద రోజుల్లో రూ.20వేల కోట్లు అప్పు చేశారు విమర్శించారు. ఉచిత ఇసుక అన్నారని, టిప్పర్ ఇసుక రూ.20వేలు పెట్టి కొనాల్సి వస్తోందని పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ ఉందో లేదో కూడా అర్థం కావడం లేదన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -గోపవరం : మండలంలోని చిన్న గోపవరానికి చెందిన బుర్రి వరద యాదవ అనే వ్యక్తి నాలుగు నెలల కిందట కువైట్‌లో గుండెపోటుతో మృతిచెందారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. విషయం తెలుసుకున్న కువైట్ యాదవ సంఘం పెద్దలు బాధిత కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో పరుకూటి సుబ్బయ్య, ఉంటా నరసింహులు, బద్వేల్ నియోజకవర్గం యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి - వేముల : విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, భోజనం అందించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు వడ్డించే భోజనాలను పరిశీలించారు. కార్యక్రమంలో తెదేపా తెలుగు యువత అధ్యక్షుడు ఆసం విశ్వేశ్వరరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు శ్రేయస్కరం

ప్రజాశక్తి - చాపాడు : పంటసాగులో రసాయన ఎరువులు అధికంగా వాడకం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతాయని వాటి స్థానంలో సేంద్రియ ఎరువులు వాడడం శ్రేయస్కరమని నవభారత్ ఫెర్టిలైజర్స్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న గురువలూరు అల్లాడుపల్లి గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం వల్ల క్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు పడిపోతాయన్నారు. తద్వారా మానవ, జంతువుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇవి పర్యవరణ కాలుష్యాన్ని పెంచుతాయని తెలిపారు. సేంద్రియ, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించ వచ్చన్నారు. అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సమస్త సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గోపవరం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, హెల్త్ సూపర్ వైజర్ బిపి వర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గోపవరం ఐదవ సచివాలయంలో శానిటరీ సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్ వైజర్లు చంద్రకళ, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ ధికారి రామకృష్ణ రెడ్డి, సిహెచ్ఒ నాగలత, హెల్త్ అసిస్టెంట్ చంద్ర, ఆరోగ్య కార్యకర్తలు నాగలక్ష్మి, గురమ్మ ఆశాలు జ్యోస్నా రామక్క, నాగజ్యోతి, రాజు, ప్రవీణ్, రామనాథ్ పాల్గొన్నారు.

సంక్రాంతికి 'ఉక్కు' పనులు ప్రారంభం

- 27న గండికోట ఉత్సవాలు
- చేనేతలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితం
- ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

సంక్రాంతికి జెఎస్‌డబ్ల్యు ఆధ్వర్యంలో సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్ ప్రారంభమవుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోరగుడిలో మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గండికోట ఉత్సవం నిర్వహిస్తున్నామన్నారు. అదానీ గ్రూపు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో దాల్మియా పక్కన పదివేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ రాబోతుందన్నారు. 10,000 మెగావాట్లతో సోలార్ ప్రాజెక్టును తీసుకొస్తున్నామన్నారు. చేనేతలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా వాడుకోవచ్చన్నారు. రైతులు కూడా పసల్ యోజన బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన చేనేత లకు మన ప్రభుత్వంలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్‌డిఎ కూటమి ఇచ్చిన హామీలలో దీపావళికి ఉచిత సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు కార్య్ర కమం ఉంటుందన్నారు. అనంతరం టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో సరైన వర్షపాతం లేకపోయినా జలాశయాలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూర దృష్టి వల్ల పట్టిసీమతో జలకళను తెచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఒక విజన్ ఉన్న నాయకుడని, నియోజకవర్గానికి మొదటి దశలోనే ఉపాధి హామీ పనులకు రూ. 16 కోట్లు విడుదల చేశారన్నారు. ఈనెల 29న దేవగుడి సుబ్బరామిరెడ్డి శంకర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్విని చేసుకోవాలన్నారు. అనంతరం ఏడి రాజగోపాల్, డిఎల్‌పిఒ ప్రసంగించారు. మోరుగుడి సర్పంచ్ కొండయ్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో నిర్వహించిన గ్రామ కమిటీలలో రూ. కోటి యాభై లక్షలతో డ్రెయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, గ్రామ నాయకులు విశ్వనాథ రెడ్డి, ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లె : పులివెందుల నుంచి గెలిచిన వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో మొండి చెయ్యి చూపారని ఎమ్మెల్సీ బి.టి. నాయుడు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ప్రజలకు సంక్షేమ పాలనను అందించిందని తెలిపారు. మంగళవారం మండలంలోని నందిపల్లెలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోకజవర్గంలోని నందిపల్లి గ్రామంలో వీధి లైట్లకు కరెంటు బల్బులు కట్టేందుకు పంచాయతీ నిధులు విడుదల చేయక పోవడం శోచనీయం అన్నారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి, పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఎంపిడిఒసంపతి దివిజా, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జయరామిరెడ్డి, రామగంగిరెడ్డి, వీరలింగేశ్వరరెడ్డి, తెలంగాణ వలి, శివకృష్ణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, వేమా కుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్‌లతో పాటు పలువురు టిడిపి నేతలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పట్టణ పరిధిలోని 38,39,40,41 వార్డులలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులతో కలసి ప్రజలకు వివరించారు. అనంతరం కూడలిలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సియం సురేష్ నాయుడు, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి,వియస్ ముక్తియార్, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, పుర కమిషనరు రఘునాధరెడ్డి, స్థానిక కౌన్సిలర్ రావలకొల్లు అరుణ, టౌన్ బ్యాంక్ చైర్మన్ సుబ్బారెడ్డి ,మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి నాయకులు నల్లబోతుల నాగరాజు, స్థానిక నాయకులు బొర్రా రామాంజనేయులు,వడ్డిబాలుడు, చౌడం వెంకటకొండయ్య, బోగా బాలవీరయ్య, సోమా బాలయ్య, గంజికుంట అంజి, చెంగా సిద్దయ్య, సిలివేరి శ్రీనివాసులు తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీల నాయకులు కార్యకర్తలు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

చాపాడు : నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మడూరు గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గంలో రోడ్ల ఏర్పాటు, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించే లక్ష్యంతో నూతన పెన్షన్లు మంజూరు చేసేందుకు అక్టోబర్ 1 నుంచి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ రవీంద్రారెడ్డి, పిఆర్ ఇన్‌ఛార్జి డిఇ మధు, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కాశినాయన : మండల కేంద్రంలోని నర్సాపురంలో మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు నెరవే రుస్తోందన్నారు. మండలంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అనుచరులు వందల ఎకరాలు భూ ఆక్రమణ చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని విచ్చారణ చేపట్టి తీసుకున్న ప్రతి ఎకరాను కూడా బయటకి తీసి పేదలకులకు పంచుతామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మైథిలి, తహశీల్దార్ నరసింహులు, నరసాపురం సర్పంచ్ ఖాజావలి, ఎంఇఒ నిర్మల, ఎపిఎం వీరాంజనేయులు పిఆర్ జెఇ బాల పుల్లయ్య, పోరుమామిళ్ల సర్పంచ్ సుధాకర్, టిడిపి నాయకులు భైరవ ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, నాయకులు పోల్ రెడ్డి కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

సింహాద్రిపురం : టిడిపి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలలో విశ్వాసం పెరిగిందని నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకుడు అజ్జుగుట్ట రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బలపనూరులో 'ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం' నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కృష్ణమూర్తి, టిడిపి నాయకుడు రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఖాజీపేట : టిడిపి వంద రోజుల పాలనలో ఎన్నికల నాటి సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని, చంద్ర బాబు నాయుడు పాలన జనరంజకంగా సాగుతుందని బూత్ ఇన్‌ఛార్జి సుబ్బారెడ్డి, కృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బి.కొత్తపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పత్తూరులో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట రమణ, ఇఒపిఆర్‌డి సుబ్బారెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బరామిరెడ్డి, గండి కోట కృష్ణయ్య, సారె పిచ్చి నాయుడు, సారె రామానాయుడు, నిగినేని పుల్లయ్య నాయుడు, ఉప సర్పంచ్ ముత్తూరు రమణ , మండల టిడిపి కన్వీనర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వేముల : స్థానిక నల్లచెరువు పల్లె గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల పరిశీలకుడు అంజి గుట్ట రఘునాథ్ రెడ్డితో కలిసి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి హాజరై టిడిపి వంద రోజుల పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల నాయకులు, అధికారు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ సూచనలు పాటించాలి : ఎమ్మెల్యే



చాపాడు : పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులతో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

వ్యవసాయశాఖ ఇచ్చే సూచనలు, సలహాలను రైతులు తప్పక పాటించి, అధిక దిగుబడులు సాధించాలని, అందుకే ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మడూరు అన్నవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చెంచుపల్లి గ్రామం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా వరి పంటను రైతులు అధికంగా సాగు చేపట్టారని, తీసుకోవాల్సిన మెలకువలు, జాగ్రత్తలను ప్రతి గ్రామంలో వివరించాలని సిబ్బందికి సూచించారు. ఎరువులు, మందులు రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మా పీడీ విజయలక్ష్మి, ఏడిఏ కృష్ణమూర్తి, ఏఓ మ్యాగీ, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతి నిధి మునిశేఖర్ రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు. **వేంపల్లె :** రైతులు నాణ్యమైన అధిక దిగుడులు సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టిందని, రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ చెప్పారు. మంగళవారం మండలంలోని బక్కన్నగారిపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి మంగళ, బుధవారం వ్యవసాయ అధికారులు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కెవికె శాస్త్రవేత్త శిల్పకళ రైతులకు సూచించారు. మండలంలోని మాదన్నగారిపల్లెలో మంగళవారం ముద్దనూరు సహాయ సంచాలకులు వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పత్తిలో గులాబీ రంగు పురుగు నివారించేందుకు ప్రొపినో ఫాస్ 2 ఎమ్ఎల్ లేదా లార్విన్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. రైతులు విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. కంది పంటలో మెలకువలు పాటించాలన్నారు. కంది పంట లేత దశలో వేప నూనె 5 ఎమ్ ఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. అనంతరం ఉల్లి పంటను పరిశీలించి సాగు వివరాలు తెలుసుకుని రైతులకు తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొ న్నారు. **ఎర్రగుంట్ల:** మండల పరిధిలోని ఇల్లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహి ంచారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు మున్నయ్య ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రేణుక, సునీల్, గ్రామ రైతులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** వ్యవసాయ విస్తరణ సేవలు రైతులకు మరింత దగ్గరగా చేరువ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎఒ శివ శంకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని రంగసాయిపురం, కాకిరేనిపల్లి గ్రామాలలో పొలంపిస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త మహేశ్వరీ, విఎఎ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **కలసపాడు :** మండలంలోని ఎగువ, దిగువ తంబళ్లపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఆయన పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు కె. ముని కుమారి పశు సంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు. **వల్లూరు :** రైతులు మెరుగైన సాగు పద్ధతులను అవలంభించాలని మండల వ్యవసాయ అధికారిని డి. సాయి జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని బాలు గారిపల్లి ,ఇసుకపల్లి గ్రా మాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి మారుతి ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారి, లైవ్ స్టాక్ ఆఫీసర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు. **కడప సిటీ :** మండల పరిధి లోని రైతులు తప్పనిసరిగా పంట నమోదు, ఫంటల బీమా చేయించుకోవాలని మండల వ్యవ సాయ అధికారి సురేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగ ళవారం ఆయన కానపల్లి, అలీఖాన్‌పల్లి గ్రామాల్లో నిర్వ హించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన రైతులు సాగుచేసిన వరి పంటలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పంటల నమోదు, పంటలబీమా, పిండం కిసాన్ కార్యక్ర మాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. దీంతోపాటు పంటలను ఆశిస్తున్న చీడపీడల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువుల, సేంద్రియ వినియోగం కలిగే ప్రయోజనాలను వివరించామని తెలిపారు. తర్వాత ప్రకృతి వ్యవసాయ అధికారులు ద్రవ జీవామృత వినియోగాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎఇలు మెహతాజ్, పావని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


కడప : రైతులకు సూచనలిస్తున్న ఎఒ సురేష్‌కుమార్‌రెడ్డి

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ ప్రభుత్వ వసతి గృహాలలో పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్స్ ఛార్జీలను తక్షణమే విడుదల చేయాలని పిఆర్‌ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక నడింపల్లిలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం-1 వద్ద విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 9 నెలల నుంచి పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు విడుదల చేయకపోవడంతో ఒక్కొక్క హాస్టల్ వార్డెన్‌కు ప్రతి నెలా కళాశాల హాస్టల్‌కు రూ. ఒక లక్ష నలభై వేలు, ప్రీమెట్రిక్ హాస్టల్‌కు అయితే నెలకు రూ.90 వేలు సగటు ఖర్చు అవుతుందన్నారు. 9 నెలలుగా బిల్లులు పెండింగ్‌లో పెట్టడం వల్ల హాస్టల్ నిర్వాహణ చెయ్యలేక హాస్టల్ వార్డెన్స్ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

'ఏచూరి' సంస్మరణ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కడప 'ప్రెస్ క్లబ్'లో ఈనెల 27న ఉదయం పదిగంటలకు నిర్వహించబోయే సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జమ్మలమడుగు ఇన్‌ఛార్జి బాధ్యులు బి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో మాట్లాడుతూ జిల్లాలో సీతారాం ఏచూరితో పరిచయం ఉన్న , జె.ఎన్.యు. విద్యార్థులు పలు రంగాల్లో స్థిరపడ్డ వారు, పార్లమెంట్లో జిల్లా ఎంపీలుగా గెలిచి ఏచూరితో పరిచయం ఉన్నవారు, ఏచూరి గురించి తెలిసిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వామపక్షాల నాయకులు ఈ సంస్మరణ సభకు హాజరవుతారన్నారు. సంతాప సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యు లు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ. గఫూర్ హాజరవుతున్నారని తెలిపారు. సంస్మరణ సభ ఒక వేదికగా అందరూ భావించి రావాలని కోరారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి జి .యేసుదాసు సభ్యులు వినయ్, దాసరి విజయ్ పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** కడప ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 27న నిర్వహించే సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్ ఇటీవల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ గౌసియాభేగం, బీబి, బొజ్జ చిన్నయ్య, రవి, ఓబులమ్మ పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ వేడుకలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్‌లో మంగళవారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సామాజిక సేవ చేసేందుకు కళాశాల ముందంజలో ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఎన్ఎస్ఎస్ చేరి తమ సేవలను సమాజానికి అందించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ద్యార్థులు పాల్గొన్నారు.

'చెకుముకి'ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరాల్ : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించే చెకుముకి సంబరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ క్యాంబెల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజు తెలిపారు. మంగ ళవారం స్థానిక క్యాంబెల్ ఆసుపత్రిలో చెకుముకి సంబరాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా ఈ పోటీ తత్వ ప్రపంచంలో ప్రతి పోటీ పరీక్షల కు హాజరుకావాలన్నారు. విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసి శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి చెకుముకి సైన్స్ సంబరాలు ఎంత గానో ఉపయోగపడతాయని తెలిపారు. 8,9,10 తరగతుల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జమ్మలమడుగు అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడుతూ జెవివి ప్రజల్లో నిరంతరం చైతన్యాన్ని, శాస్త్రీయ అవగాహనను పెంపొందించుటకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సుబ్బయ్య, రాజు పాల్గొన్నారు.

రంపాడు క్లినిక్‌లో టాస్క్‌ఫోర్స్ తనిఖీ

ప్రజాశక్తి-కాశినాయన : మండలంలోని నరసాపురం ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న ఓబులాపురం క్లినిక్ సెంటర్‌ను ఆరోగ్యశాఖ కడప టాస్క్ ఫోర్స్ టీం తనిఖీ చేపట్టారు. జిల్లా ఎస్ఒ రమేష్ రెడ్డి వైద్య సిబ్బందితో కలిసి గర్భిణులకు, పిల్లలకు బిపి షుగర్, రక్తపరీక్ష నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు ఆరోగ్యశాఖ కేంద్రంలో ఉండే డాక్టర్ల సలహాలు పాటించి వైద్యం తీసుకోవాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడూ ఎలాంటి వ్యాధులు సంభవిస్తున్నాయో కనుగొని సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిపిఒ నారాయణ ఎస్ఒ జాకోబ్, డిపి హెచ్ఎన్ శాంతికళ, పిహెచ్‌సి డాక్టర్ ప్రశాంతి, సూపర్‌వైజర్లు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు **ఎర్రగుంట్ల :** మండల పరిధిలోని చిలమకూరు పశు వైద్యశాలను పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ వెంకటరామిరెడ్డి, సహాయ సంచాలకులు మునయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని రకాల రిజిష్టర్లు, మం దులు, వ్యాక్సిన్లను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సాధిం చాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోషక ఆహార మాసోత్సవం

ప్రజాశక్తి - వేముల : మండలంలోని స్థానిక రాసుకుంటపల్లి అంగన్ వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవం మంగళవారం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, తల్లులు, కిశోరబాలికలకు అంగన్వాడీ కార్యకర్తలు పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త , ఆయాలు, పంచాయతీ కార్యదర్శి, ఆశా, ఎఎన్ఎం, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పాల్గొన్నారు.

గృహోపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : పట్టణంలోని టీస్టాల్ దస్తగిరి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఆయన కుటుంబసభ్యులు విభిన్న ప్రతిభావంతులకు గృహోపకరణాలు పంపిణీ చేశారు. ముందుగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో కుమార్తె ప్రీతి చైతన్య, సహచర మిత్రులు లోమడ జనార్దన్ రెడ్డి దస్తగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం 30 మందికి నాన్ స్టిక్, కుక్ వేర్స్ పంపిణీ చేశారు. స్వీట్లు, పండ్లు కూడా అందించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, దస్తగిరి సతీమణి పద్మావతి, కుమార్తె ప్రీతిచైతన్య, టీచర్ కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి, ప్రసాద్, గంగిరెడ్డి పాల్గొన్నారు.

FORM NO. 14 [See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/297/2019. 28-08-2024

State Bank of India
Versus
Modem Srinivasulu Srinivasa Rao And Another

To
(CD 1) Sri Modem Srinivasulu @Srinivasa Rao, S/o Late Venkata Subbaiah, D No 3/78, Brahman Street, Siddavataram, YSR Cuddapah-516 237, A.P.
(CD 2) S Srinivasulu, Occ: Asst Divisional Engineer, O/o Occ, Sub Division, A.P.S.P.D.C.L, YSR Cuddapah District, A.P.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/486/2017 an amount of Rs 3044938.00 (Rupees Thirty Lakhs Forty Four Thousands Nine Hundred Thirty Eight Only) along with pendentellite and future interest @ 10.25% Simple Interest Yearly w.e.f. 09.04. 2019 till realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/ Fully/Limited). 2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under. 3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing. 4. You are hereby ordered to appear before the undersigned on 16/10/2024 at 10:30 a.m. for further proceedings. 5. In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 28/08/2024.

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)

COPY TO :- State Bank Of India, Cuddapah Main Branch, Seven Roads, Cuddapah, YSR Cuddapah District, A.P.
You are directed that the payment made, if any, by the Certificate Debtor(s) be credited to the consolidated account of all debts due in this case from the Certificate Debtor(s) and the Recovery Officer kept posted with the payment position regularly.
The consolidated account so maintained will be subject to the verification of the Recovery Officer. You are further directed to submit an up to date statement of the total claim in respect of the above matter and full details of property particulars wherefrom the recovery of the debt is to be made.
Note: Strike out whichever is not applicable.